# షూటింగ్ బాల్ పోటీలకు జిల్లా జట్టుకు ఆర్.కె.ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపిక




ఇబ్రహీంపట్నం, ఉదయతార : కేతనకొండ లోని ఆర్.కె ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు షూటింగ్ బాల్ పోటీల్లో సత్తా చాటి జిల్లా జట్టులో స్థానం పొందారు ఇటీవల విజయ ఇంజనీరింగ్ కాలేజ్ నిర్వహించిన షూటింగ్ బాల్ జిల్లా స్థాయి పోటీల్లో ఆర్కే కళాశాల విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు వీరిలో మహిళా విభాగంలో ఎం హారిక బి లావణ్య పురుషుల విభాగంలో సిహెచ్ సాయికిరణ్, వి.అశ్విన్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 18 19 తేదీల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటిల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు కళాశాల పీడీలు వై కరుణాకర్,ఐ.గోపాలరావు తెలియజేశారు వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. రామ కృష్ణయ్య, కళాశాల యాజమాన్యం, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.వీరు భవిష్యత్తులో రాష్ట్రం తరపున ఆడటానికి వారికి మంచి అవకాశాలు రావాలని కోరారు.